# భారతీయతను గౌరవిస్తాం: బ్రిటీష్ హైకమిషనర్

అమీర్‌పేట, బన్సీలాల్‌పేట, న్యూస్ టుడే: తాము భారతీయతను ఎంతో గౌరవిస్తామని బ్రిటీష్ హై కమిషనర్ సాజిద్ జావిద్ అన్నారు. గురువారం బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌ను ఆయన సందర్శించారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. సంస్కృతి, క్రీడలపై ముచ్చటించారు. విద్యార్థులు ఎక్కువగా యూకే కంటే అమెరికానే ఎంచుకోవడంపై పలు ప్రశ్నలు అడిగారు. ఇమ్మిగ్రేషన్ కఠినతరమనే అపోహలున్నాయని, అన్ని దేశాల మాదిరిగానే యూకేకు సులువుగా వెళ్లొచ్చని హైకమిషనర్ పేర్కొన్నారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థి కరణ్‌బిలీ మోరియా బ్రిటీష్ పార్లమెంట్‌లో సభ్యులని గుర్తు చేశారు.


బిర్యానీని ఆరగిస్తున్న బ్రిటీష్ హైకమిషనర్, అధికారులు

విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. బ్రిటీష్ హైకమిషనర్ బృందం విద్యార్థులతో కలిసి సికింద్రాబాద్ ప్యారడైజ్ హోటల్‌లో విందు ఆరగించారు.